సభ్యులకు మాత్రమే

ECHOES INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

మే 2014

సంపుటి 7, సంచిక 3

# పూజ్య బాబూజీ మహరాజ్‌గారి 115 వ జన్మదిన ఉత్సవాలు – ఏప్రిల్ 29,30 – మే 1, 2014






## DJ పార్క్, తిరుప్పూర్

కొన్ని వారాల ముందు నుండే ఉత్సవానికి కావలసిన పనులు ప్రారంభమయ్యాయి. ఉత్సవానికి ముందటి వారాంతానికే అభ్యాసీలు అక్కడికి రావడం ప్రారంభమయ్యింది. అక్కడి వాతావరణం నిశ్శబ్దంతో కూడిన సంతోషంతో, ఆశాపూర్వకంగా మారసాగింది.

## ధ్యానమందిరంలో

మెడిటేషన్ హాల్ వేడుకగా అలంకరింపబడింది, బాబూజీ గారి చిత్రపటం వేదికపైన ప్రాధాన్యతతో ప్రస్ఫుటంగా ఉంది. పెద్ద పెద్ద LCD స్క్రీన్‌లు ఏర్పాటు చేయడంవల్ల జరుగుతున్న కార్యక్రమాలను అందరూ దగ్గరగా చూడడానికి వీలయ్యింది. డీహైడ్రేషన్ కాకుండా ఉండటానికి తగినంత నీరు తాగాలని అభ్యాసీలకు సూచించడం జరిగింది, అందుకు తగ్గట్లు మెడిటేషన్ హాల్లో వాలంటీర్లు అందరికీ మంచినీళ్ళు ఇచ్చారు.

ఆరోగ్యరీత్యా మాస్టర్ చెన్నైలోనే ఉండటంవల్ల, మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో సో॥ కమలేష్ పటేల్ ఎనిమిది సత్సంగ్‌లు నిర్వహించారు. సత్సంగ్‌లు అక్కడున్న దాదాపు 15,000 మంది అభ్యాసీలను ఉత్తేజపరిచేవిగాను వారి అనుభవాన్ని మెరుగు పరిచేవిగా ఉన్నాయి. ఏప్రిల్ 29 న సత్సంగ్ తరువాత మార్చ్, 2014 లో వచ్చిన కొన్ని ప్రత్యేకమైన విస్పర్స్ సందేశాలను చదవడం జరిగింది. మాస్టర్‌గారి వారసునిగా సో.॥ కమలేష్ పటేల్‌ని ధృవీకరించడాన్ని, సంపూర్ణ అంగీకారాన్ని ఈ సందేశాలు తెలియజేశాయి. 29 ఉదయాన చిన్నారులు కొన్ని కొత్త ప్రచురణలని విడుదల చేశారు. బాబూజీ గారు అభ్యాసీలకు వ్రాసిన ఉత్తరాలు, ఇంతకు ముందు హిందీలోనే ప్రచురింపబడిన వ్యాసాలతో కూడిన ఈ క్రొత్త పుస్తకాన్ని గురించి సో.॥ కమలేష్ మాట్లాడుతూ,












"గమ్యం పట్ల ఎటువంటి భ్రమ లేకుండా, దారి తప్పకుండా, ఈ సందేశాలపై దృఢ విశ్వాసంతో, మనపై మనకి నమ్మకంతో, మానవాళి పట్ల ప్రేమతో, జీవితాంతమూ ప్రేమస్వరూపాలుగా మారేట్లుగా బాబూజీ మనలనందరినీ ఆశీర్వదించుదురుగాక"
– పార్థసారథి రాజగోపాలచారి.

ఈ పుస్తక సంకలనానికి కృషి చేసిన వారి గురించి ప్రస్తావించారు. వేడి ఎక్కువగా ఉన్నప్పటికీ అభ్యాసీలు కార్యక్రమం ముగిసే వరకు మెడిటేషన్ హాల్లోనే ఉన్నారు.

30వ తేదీ ఉదయాన, 6 గం॥ సత్సంగ్ తర్వాత సో॥ కమలేష్ ఆరు వివాహాలు నిర్వహించారు. కొద్దిపాటి విరామం తర్వాత చెన్నై నుండి వీడియో లింక్ ద్వారా మాస్టర్‌గారు అందరికీ కనపడ్డారు. ఈ వీడియో లింక్ ద్వారా మాస్టర్ గారి మనుమరాలు మాధురి క్రిష్ణ చదివిన విస్పర్స్ సందేశాన్ని, మాస్టర్‌గారు చేసిన ప్రసంగాన్ని అక్కడున్న వారందరూ వినడం సాధ్యమయ్యింది. ఈ వీడియో లింక్, అన్ని దేశాలలోని SRCM సెంటర్లకు అందుబాటులో ఉండింది.

30వ తేదీ సాయంత్రం వేడి కాస్త తగ్గి చల్లని గాలి వీచింది, సోదరి రంజన గారి భజనలు అందరినీ మాస్టర్‌గారి స్మృతిలోకి తీసుకెళ్ళాయి.

## మిగతా కార్యక్రమాలు

సెంటర్ ఇన్‌చార్జ్, జోనల్ ఇన్‌చార్జ్‌ల, ఆశ్రమ మేనేజర్ల సమావేశం జరిగింది. అలాగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే అభ్యాసీలు, వాలంటీర్ల సమావేశమవ్వడం, చర్చించుకోవడం జరిగింది.









వయసు వారీగా మూడు చిల్డ్రన్ మరియు యూత్ సెంటర్లని ఏర్పాటు చేశారు. వివిధ కార్యక్రమాలలో పిల్లలు నిమగ్నమయ్యారు. మెరిసే రంగులతో చేసిన 8,000 కు పైగా ఒరిగామి 'శాంతి కొంగల' తో (పీస్ క్రేన్స్), ఆ ప్రాంతాన్ని అలంకరించారు. సో॥ కమలేష్‌తో పాటు తమ ప్రాంతీయ భాషల్లో నూతన ప్రచురణలని విడుదల చెయ్యడానికి లక్కీ డ్రా ద్వారా పిల్లల్ని ఎంపిక చేశారు. ఈ భండారాలో సుమారు 2,500 మంది పిల్లలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం లేకుండా, మామూలుగా ఏర్పాటు చేసే పెద్ద కాంటీన్‌తో పాటు ఇంకా మూడు కాంటీన్లు ఏర్పాటు చేశారు. భండారాలో అన్ని సజావుగా జరగడానికి భోజనశాల, వసతికై టెంట్లు, హిస్టరీ ప్రదర్శన, ఫొటో గాలరీ, టీ షర్ట్స్ మొదలైన వాటికై ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. మాస్టర్ కాటేజ్ వెలుపల ఏర్పాటు చేసిన 'సైలెంట్ జోన్' మనల్ని మాస్టర్‌గారి స్మరణలో ఉండడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించింది.

## ప్రసంగాలు

భండారా సందర్భంగా సో॥ కమలేష్ మూడు సార్లు ప్రసంగించారు. క్రమబద్ధమైన సాధన











ప్రాధాన్యతను, అవసరాన్ని ఆయన ఖచ్చితంగా చెప్తూ, బాబూజీ గారి బోధనల్ని పునరుద్ఘాటించారు. మే 1న వారిచ్చిన ముగింపు ఉపన్యాసంలో, "మన వికాసాన్ని ఎల్లప్పుడూ మందగించేలా చేస్తున్న ఒకే ఒక అంశం కోరికలు; ధ్యానం ద్వారా, నిరంతర స్మరణని సాధన చెయ్యడం ద్వారా, కోరికలు మనల్ని ఎంత మాత్రం ప్రభావితం చెయ్యలేని స్థితిని సాధించడానికి ప్రయత్నించాలి" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించడానికి సహాయపడిన కో-ఆర్డినేటర్స్, వాలంటీర్లు అందరికీ కృతజ్ఞతలు చెబుతూ – "అజ్ఞాతంగా సేవ చేసిన వారందరూ, వారి జీవిత గమ్యం మాస్టర్ గారి దయార్ద్ర హృదయంతో గాఢంగా అనుసంధానమై ఉందని నమ్మకంగా తెలుసుకోవాలి" అని చెప్పారు.

## మణపక్కంలో

దాదాపు 3,500 మంది అభ్యాసీలు మణపక్కంకి వచ్చారు. మెడిటేషన్ హాల్ ప్రవేశాన్ని పూలతో, రంగు రంగుల ముగ్గులతో వేడుకగా అలంకరించారు. ఏప్రిల్ 29, 30, మే 1వ తేదీలలో ఉదయం పూట సత్సంగాన్ని మాస్టర్ నిర్వహించారు. వివిధ దేశాల నుండి వచ్చిన అభ్యాసీలను వారు కలిశారు. 30 వ తేదీ ఉ॥ 6 గం॥కి మాస్టర్ తమ కాటేజీలో ప్రసాదాన్ని పంచారు. వారు ఉత్సాహంగా గొప్ప తేజస్సుతో కనిపించారు. సత్సంగ్ తర్వాత తిరుప్పూర్‌లో జరుగుతున్న భండారాకి వీడియో లింక్ ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 30న వచ్చిన విస్పర్స్ సందేశాన్ని సోదరి మాధురి క్రిష్ణ చదివారు. తర్వాత మాస్టర్‌గారు స్వయంగా ప్రసంగించారు. ఇటీవల వచ్చిన విస్పర్స్ సందేశాల గురించి మాట్లాడుతూ, భవిష్యత్తులో మిషన్ కొనసాగుతుందని ఈ సందేశాలు ప్రగాఢమైన భరోసాను ఇస్తున్నాయని, అయితే, మనం ప్రస్తుత సమయాన్ని గురించే ఆలోచించాలని, రాబోయే కాలాన్ని గురించిన విషయాన్ని భవిష్యత్తుకే వదిలెయ్యాలని చెప్పారు. "నేను మళ్ళీ చెబుతున్నాను – మనం ఇప్పుడు మనమున్న సమయంనుండి, ప్రకృతి మనల్ని ఏ పరిస్థితుల్లో ఉంచిందో వాటి నుండి వీలైనంత ప్రయోజనాన్ని తీసుకోవాలి, ఈ రోజున ఈ స్థితిలో ఉన్న మన మిషన్, మనకు ప్రకృతి ఇచ్చిన ఒక అవకాశం – ఈ మిషన్ మనకు ఎటువంటి ప్రయోజనాలను ఇస్తుందో వాటిని స్వీకరిస్తూ అందరి పట్ల ప్రేమతో, ఎటువంటి దురభిప్రాయాలు, దురహంకారము, ద్వేషం, విమర్శలు లేకుండా, ఎటువంటి జంకు లేకుండా పురోగమించాలి. వీటి గురించి మాట్లాడడం చాలా సులువు, కానీ ఆచరణలో పెట్టడం చాలా కష్టం." అని ఆయన అన్నారు. సోదరి మందనతో కలిసి మాస్టర్‌గారు ఒక బర్త్‌డే కేక్‌ని కట్ చేసి బాబూజీ గారికి నివేదించారు.

> "మనం పురోగమిస్తున్నట్లైతే, ఇక్కడ కూడా మనం పురోగమించాలి. మన పురోగతి ఇక్కడ ప్రారంభమై అక్కడికి చేరడంతో ముగుస్తుంది. మరి ఈ పురోగతి ఎలా మొదలౌతుంది? మన హృదయాలలో ఒక తేలికదనాన్ని పెంపొందడం ద్వారా, ఎటువంటి దురభిప్రాయాలూ, భిన్నాభిప్రాయాలూ లేకుండా, ద్వేషరహితంగా, మానవాళినంతటినీ గుండెలకు హత్తుకొనే స్వభావం పెంపొందడం ద్వారా మన పురోగతి మొదలౌతుంది."
>
> – పీ. రాజగోపాలచారి.





## మణపక్కం విశేషాలు

### ఫిబ్రవరి 2014

### 'గాయత్రి'లో మాస్టర్ గారు (ఫిబ్రవరి 5 – 14 )

ఫిబ్రవరి అయిదున, తిరువళ్ళూరులో మెడికల్ సెంటర్ నిర్మాణాన్ని మాస్టర్‌గారు ప్రారంభించాలన్న ప్రణాళిక ఉండింది. అయితే మాస్టర్ గారు ప్రయాణంచేసే పరిస్థితిలో లేనందున, సో.॥ కమలేష్, సో.॥ పి.ఆర్.కృష్ణలను ఆ పనిమీద పంపించారు. ఆ తర్వాత సుమారు పదకొండు గంటలకు, మాస్టర్ గారు ఒక మాల్‌కు వెళ్ళి, కొన్ని తినుబండారాలు కొని, గాయత్రికి వెళ్ళి కుటుంబ సభ్యులందరినీ ఆశ్చర్యపరిచారు. తిరిగి ఆశ్రమానికి వచ్చేసే ఉద్దేశ్యంతో వెళ్ళినప్పటికీ, తమ ఆలోచనను మార్చుకుని గాయత్రిలోనే ఉండిపోయారు.

### కాన్పూర్ ఆశ్రమ నిర్మాణ ప్రారంభోత్సవం :

ఆదివారం, ఫిబ్రవరి 9

మాస్టర్ గారు చాలా త్వరగా తయారైపోయారు; అయినా ఇంకా పూర్తిగా స్వస్థతతో ఉన్నట్లు కనిపించలేదు. అలా ఉన్నప్పటికీ ఆయన వీడియో లింక్ ద్వారా కాన్పూరులోని అభ్యాసీలను పలకరించారు. వారూ ఎంతో ప్రేమతో ప్రతిస్పందించడంతో, ఆయన వెంటనే చాలా తాజాగా అయ్యి వాళ్ళందర్నీ ఉద్దేశించి మాట్లాడారు. శంకుస్థాపనకు ఇటుకల్ని ఏవిధంగా పేర్చాలో మాస్టర్‌గారు వారికి సూచించారు. తర్వాత, ఆ ఆశ్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న తరువాత, వారితో "నేను ఇక్కడినుండి మీ అందరితో సత్సంగం మొదలు పెడుతున్నాను, మీరందరూ అక్కడ ధ్యానంలో కూర్చోవచ్చు' అన్నారు. పూర్తిగా ఒక గంట పాటు సిట్టింగ్ ఇచ్చిన తర్వాత, మాస్టర్ గారు చాలా అలిసిపోయి, విశ్రాంతి తీసుకోవడానికై తమ గదిలోకి వెళ్ళిపోయారు.

ఈ కార్యక్రమం జరుతున్న సమయంలో సో.॥ కమలేష్ మణపక్కం ఆశ్రమంలో కొన్ని వివాహాలను నిర్వహించారు.



### యూరోపియన్ ప్రిఫెక్ట్‌ల సెమినార్ :

15 – 20 ఫిబ్రవరి 2014

ఈ సెమినార్‌ను ప్రారంభించటానికి, మాస్టర్ గారు పదిహేనవ తారీకున ఆశ్రమానికి వచ్చారు. ప్రిఫెక్ట్‌లు ఉన్న డార్మెటరి 'ఎ' లో ఆయన సత్సంగ్ నిర్వహించి, ప్రిఫెక్ట్‌ల పనిలో సూక్ష్మత్వాన్ని గురించి మాట్లాడారు. ప్రశిక్షకులుగా మనం చేసే పనిని ప్రేమతో చేసినప్పుడు, దాన్ని మరింత సూక్ష్మంగా చేయగలిగి, ఇంకా ప్రభావవంతంగా నిర్వహించగలుగుతామని ఆయన చెప్పారు. దీనికి సంబందించి ఎన్నో ఉదాహరణలను ఆయన వారితో పంచుకున్నారు. మాస్టర్‌గారు తిరిగి 'గాయత్రి'కి వెళ్ళిపోతూ ఉండడంతో, ఆయన వారందర్నీ చిన్న చిన్న గ్రూపులుగా గాయత్రికి రమ్మని ఆహ్వానించారు.

### ఇంటర్నేషనల్ స్కాలర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం (ఐ.ఎస్.టి.పి)

ఫిబ్రవరి పదిహేనున, మాస్టర్ గారు ఐ.ఎస్.టి. ప్రోగ్రాంలో పాల్గొన్నవారినీ, కార్యక్రమ నిర్వాహకులను, తనతోపాటు భోజనానికి ఆహ్వానించారు. పాల్గొన్నవారందరికీ సర్టిఫికెట్లు అందించి, అందరూ భోజనం చేస్తున్నారని నిర్ధారించుకొన్న తరువాత, ఆయన కూడా వారితో కలసి భోజనం చేసారు. ఆ సాయంత్రం ఆయన గాయత్రికి తిరిగి వెళ్ళారు.

### ఆదివారం, ఫిబ్రవరి పదహారు

మాస్టర్ గారు గాయత్రికి వచ్చిన సుమారు అరవైమంది అభ్యాసీలతో సత్సంగ్ నిర్వహించారు. ఆ తర్వాత అలసటగా ఉండడంతో, లోపలికి వెళ్ళి చికిత్స తీసుకున్నారు.

ఆ సాయంత్రం, ప్రిఫెక్ట్‌ల సెమినార్ కు వచ్చినవారిలో సుమారు అరవై మంది 'గాయత్రి'కి వచ్చారు. మాస్టర్ గారు వారందరితో హాల్‌లో కూర్చుని ఉండగా అందరికీ అల్పాహారం అందించబడింది. ముందు సమావేశమంతా నిశ్శబ్దంగా ఉండినది; తర్వాత ఒక సోదరి వయొలిన్ వాయించింది. తర్వాత ఆ సోదరి, వయొలిన్ ప్రకంపనల (వైబ్రేషన్స్) గురించి మాట్లాడినప్పుడు, మాస్టర్ గారు 'ప్రతి ఒక్కటీ ప్రకంపనే' అని అన్నారు. ఆ సోదరి ఒక పాటను వయొలిన్ పై వాయించడం పూర్తిచేయగానే, మాస్టర్ గారు ఇంకొకటి వాయించ మన్నారు. ఆ తర్వాత కొంతమంది అభ్యాసీలు ముందుకొచ్చి, ఆయనకి కొన్ని ఉత్తరాలను, కానుకలు ఇచ్చారు. మాస్టర్ గారు,



continued.



తమ యూరోప్ ప్రయాణాలను గుర్తుచేసుకుంటూ, భాషల గురించి మాట్లాడుతూ, కొన్ని భాషలు ముఖ్యంగా స్కాండినేవియన్ భాషలు నేర్చుకోవటం చాలా కష్టం అని అన్నారు.

ఆ వారమంతా దాదాపు ఇదేవిధంగా కొనసాగింది: ప్రొద్దున్నపూట కొంతమంది అభ్యాసులు ఆయన్ని కలవ డానికి వచ్చేవారు. సాయంత్రం యూరోపియన్ సెమినార్ లోని యాభైఅరవై మంది ప్రిఫెక్ట్‌లు, గుంపుగా వచ్చి ఆయనను కలిసేవారు.

### ఆదివారం, ఫిబ్రవరి 23

మాస్టర్‌గారు సంపూర్ణ స్వస్థతతో లేకుండా ఉంటున్నందువల్ల, 'గాయత్రి'కి వెళ్ళి ఆయన్ని ఇబ్బంది పెట్టవద్దని ప్రకటించినప్పటికీ, చాలామంది అక్కడకి వెళ్ళారు. మాస్టర్ గారు ఒక సుదీర్ఘ (గంట పదినిమిషాలు) సిట్టింగ్ ఇచ్చారు. ఆ తర్వాత చాలా అలిసిపోయారు. అయినప్పటికీ, లోపలకి వెళ్ళే లోపు కొంతమందిని కలిసి వెళ్ళారు.

### ఫిబ్రవరి 24 – 29

మాస్టర్‌గారి ఆరోగ్యం రోజుకొకలాగా ఉంటోంది. గురువారం రాత్రి, ఆయన మనవడు భార్గవ్ ఢిల్లీ నుండి వచ్చాడు. అప్పటి నుండి మూడురోజులూ మాస్టర్‌గారు ఉత్సాహంగా, ఆనందంగా ఉన్నారు.

## మార్చ్ 2014

### గాయత్రిలో మాస్టర్ : మార్చ్ 1 – 9

మార్చ్‌నెల మొదటివారం చివర్లో, భార్గవ్ గాయత్రిలో ఉండడం, మాస్టర్ గారికి మంచి మార్పును ఇచ్చింది. వారి కుటుంబసభ్యులందరికీ, అతనితో సమయం గడప గలిగారు. భార్గవ్ రెండవ తారీకున, తిరిగి ఢిల్లీ వెళ్ళిపోయాడు.

భార్గవ్ వెళ్ళిపోయిన తర్వాత కూడా, మాస్టర్ గారు గాయత్రిలో ఇంకొక వారం ఉన్నారు. ఆయన విశ్రామంగా ఉంటూ, ఓపికున్నప్పుడల్లా సత్సంగ్ నిర్వహించేవారు. ఆయన్ని కలవటానికి ఎక్కువమంది అభ్యాసీలు రాకపోవడం, ఆయన విశ్రాంతిగా ఉండి కాస్త సేదతీరారు. వారం ముగిసేప్పటికి ఆయన తిరిగి మణపక్కం వచ్చేయటానికి సిద్ధంగా ఉన్నారు.

### తిరిగి మణప్పాకంలో – సోమవారం మార్చ్ 10

సుమారు ఒక నెలరోజులు గాయత్రిలో గడిపినతర్వాత మాస్టర్ గారు మళ్ళీ ఆశ్రమానికి వచ్చారు. ఆయన ఆరోగ్యం నెమ్మదిగా కుదుటపడడంతో, కొంతవ రకూ సౌకర్యంగా తిరుగ గలుగుతున్నారు. ఆశ్రమానికి వచ్చిన తర్వాత, తన గోల్ఫ్ కార్టులో వెళ్ళి, అక్కడ ఉన్నవారిని పలకరించి, జరుగుతున్న వివిధ నిర్మాణ కార్యాలను పర్యవేక్షించారు. తర్వాత సిట్టింగ్‌లు ఇవ్వడంలో, అభ్యాసీలను కలవ డంలో, మిషన్ కార్యనిర్వాహణ పనుల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన కాటేజి బయట కూర్చున్నప్పుడల్లా, చుట్టూ అభ్యాసీలు గుమిగూడేవారు.

### మాస్టర్ గారి సత్సంగ్ : ఆదివారం, మార్చి 16

మాస్టర్ గారు ఆరింటికల్లా తయారైపోయి, "ఇవాళ నాకు ఒంట్లో బాగా ఉంది" అన్నారు. అప్పుడు ఒక అభ్యాసి, 'ఇవాళ హోళి మాస్టర్' అన్నారు. మాస్టర్ గారు ఉత్సాహంతో, 'అయితే ఇవాళ నేను వెళ్ళి సత్సంగ్ నిర్వహిస్తాను' అన్నారు. ఆయన గంటకు పైగా సత్సంగ్ నిర్వహించి, తమ కాటేజికి తిరిగివచ్చారు.

### గీతా పఠన కార్యక్రమం

సో.॥ సంస్కృత్ కణ్ణన్, 'గీత' పై నిర్వహిస్తున్న ప్రసంగ కార్యక్రమంలోని ఆఖరి (పద్దెనిమిదవ) అధ్యాయం ఇవాళ్టితో పూర్తవ్వాల్సి ఉంది. సమావేశం గంటన్నర సేపు కొనసాగింది. అందులో ఆయన, 'గీత' లోని అనేక శ్లోకాల అర్థాన్ని, శ్రీకృష్ణుని సందేశమైన 'అన్నీ వదిలేయండి, నా శరణు చేరండి' అనే దాన్ని గురించి వివ రించారు. మాస్టర్ గారు చాలా శ్రద్ధగా కార్యక్రమాన్ని వీక్షించారు. ఆ అధ్యాయం ఈ వారంతో పూర్తి అవ్వాల్సి ఉంది. కానీ ఇంకా మిగిలి ఉండటంతో, మరుసటి ఆదివారానికి పొడిగింపబడింది.





**గృహ ప్రవేశం :** బుధవారం,19 మార్చ్ 2014

మాస్టర్‌గారు, ఆశ్రమం వెనుక ఉన్న 'ద్వారక' గృహ సముదాయానికి వచ్చి ఒక గృహప్రవేశం చేశారు. వారు సేరుగా పై అంతస్తుకు పెళ్ళి, ఆ ఇంటిలోకి పెళ్ళబోతున్న కుటుంబసభ్యులను పిలిచి, వారికి ప్రసాదాన్ని ఇచ్చారు. తదనంతరం ఆయన సత్సంగ్ నిర్వహించారు. దాదాపు 400 మంది అభ్యాసీలు సత్సంగ్‌లో పాల్గొన్నారు. మాస్టర్‌గారు తమ చక్రాల కుర్చీలో ఆ ఇంటిలో తిరిగి, కొంత సమయాన్ని గడిపి ఆ తరువాత క్రింది అంతస్తులో ఉన్న సో॥ కమలేష్ ఇంటికి పెళ్ళారు.

**సో॥ కమలేష్ గారి ఇల్లు:** 19 – 25 మార్చ్ 2014

మాస్టర్‌గారు కొన్ని రోజులు అక్కడ ఉండడానికై నిశ్చయించారు. ఎప్పటిలాగానే ప్రొద్దున సాయంత్రపు పేళల్లో వారి దర్శనార్థులై అభ్యాసీలు వచ్చేవారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అయిన తరువాత మాస్టర్‌గారు సత్సంగ్ నిర్వహించేవారు. సాయంత్రం పూట తమ ఫిజియోథెరపీ సమయం వరకూ, అక్కడి హాల్‌లోకి వచ్చి అక్కడ సమావేశమైన అందరినీ కలిసేవారు. ఈ దినచర్య ఆదివారం వరకూ కొనసాగింది.

ఆదివారంనాడు, సో॥ కమలేష్ సత్సంగ్ నిర్వహించడానికై ఆశ్రమానికి పెళ్ళిన తరువాత, మాస్టర్‌గారు వచ్చి అక్కడ ఉన్న వారందరికోసం సత్సంగ్ నిర్వహించారు. చాలా సేపు సాగిన ఆ సిట్టింగ్ తరువాత, ఆయన అలసి పోయినట్లు కనిపించారు. వారు శ్వాస తీసుకోవడంలో కాస్త కష్టపడ్డారు.

**గీతా పఠన కార్యక్రమం:** ఆదివారం, 23 మార్చ్ 2014

మాస్టర్‌గారు సో॥ కమలేష్ గారి ఇంట్లో ఉండడంతో, గీతాపఠన కార్యక్రమాన్ని ఆయన చూసేందుకై అక్కడికి ఆశ్రమ మెడిటేషన్ హాల్‌తో వీడియో అనుసంధానం చేసారు. ఆయన తమ ఆరోగ్యం బాగులేనప్పటికీ, చివరి పఠన కార్యక్రమంగా నిర్ణయించబడిన ఆనాటి గీతాపఠనంలో పూర్తిగా తల్లీనులైపోయారు. చివరిలో, అన్ని గీతాధ్యాయలపై ఇంకొక సమాలోచనా కార్యక్రమము, ప్రశ్నోత్తరాల కార్యక్రమమూ ఉంటుందని ప్రకటించారు.

**మాస్టర్‌గారి అనారోగ్యం:** 23 – 31 మార్చ్ 2014

మాస్టర్‌గారు ఇంకా అనారోగ్యంగా ఉండడంవల్ల, కొన్ని పైద్య పరీక్షలు చేసి వారికి చికిత్స ప్రారంభించారు. వారు తమ కాటేజ్‌కి తిరిగి పెళ్ళాలని అభిలషించినప్పటికీ, వారు చాలా నీరసంగా ఉండడంతో పెళ్ళలేదు. ఆయన కాస్త ఆరోగ్యవంతులై, శక్తి వచ్చిన తరువాత, మార్చ్25 నాడు, తిరిగి కాటేజ్‌కి వచ్చారు.

## ఏప్రిల్ 2014

ఏప్రిల్ మొదటి రెండు వారాల పాటూ మాస్టర్‌గారి ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండింది. ఒక డాక్టర్ల జట్టు వారికోసం కాటేజ్‌లోనే ఉండింది. దర్శనార్థులెవరినీ అనుమతించలేదు. అనారోగ్యం ఏమిటో గుర్తించి సరైన మందులు ఇవ్వడం మొదలైన తరువాత మాస్టర్‌గారి ఆరోగ్యం నెమ్మదిగా, నిలకడగా కుదుటపడసాగింది. మందులవల్ల వచ్చిన మత్తువల్ల ఆయన చాలాసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తమ ఆరోగ్యం కాస్త కుదుటబడి ఆయన ఆరోగ్యంగా ఉన్నానప్పటినుండీ మాస్టర్‌గారు కాసేపు బయటకు వచ్చి, కాటేజ్ ముందో, లేక బాబూజీ మండపంలోనో కూర్చోవడం ప్రారంభించారు.

బరోడా నుండి ముగ్గురు అభ్యాసీ సోదరీమణులు తమ కుటుంబ సమేతంగా మాస్టర్‌గారిని కలవడానికి వచ్చారు. వారు రావడంతో మాస్టర్‌గారు ఎంతో సంతుష్టులై, చాలా సమయం వారితో గడిపారు.

మాస్టర్ గారు తమ సంభాషణలో వివరిమ్చిన కొన్ని విషయాలు:

"నిజమైన శక్తి ఎప్పుడూ మృదుత్వంలోనే ఉంటుంది. బలహీనులే కఠినంగా ఉంటారు."

"నిజమైన మార్పు అన్నది ప్రవర్తనలో, పైఖరి మెరుగుపడడంతో మాత్రమే స్పష్టంగా కనపడుతుంది."

"చేసే పని తగ్గిపోయే కొద్దీ బాధ్యత పెరుగుతుంది."

**తమిళ నూతన సంవత్సరం:** 14 ఏప్రిల్ 2014

మాస్టర్‌గారు పేకువగా నిద్ర లేచి, కొంతమంది అభ్యాసీలను పలకరించారు. మెడిటేషన్ హాల్‌లో సత్సంగ్ నిర్వహించాలని ఆయన ముందుగా అనుకొన్నప్పటికీ, ఉన్నట్టుండి అలసటతో నీరసంగా అవడంతో రద్దుచేసుకొన్నారు. ఆరోజు ఆయన ఇంకెవరినీ కలవలేకపోయారు.

**విషు, కేరళ నూతన సంవత్సరం:** 15 ఏప్రిల్ 2014

కాటేజ్ పెలుపల, కేరళ నూతన సంవత్సరమైన 'విషు' పండుగను జరుపుకోవడానికై కేరళ నుండి వచ్చిన దాదాపు ఎనభై మంది



అభ్యాసీలను, చెన్నైకి చెందిన కొంత మంది మళయాళీలను కలవడానికి మాస్టర్ గారు కాటేజ్ బయటకు వచ్చారు. మాస్టర్‌గారు వారికి, 'విషుక్కణి' – విషు వేడుక జరుపుకొనే రోజు మొట్ట మొదటగా చూడబడే మంగళకరమైన పళ్ళు, కూరగాయలు, పూలు, ఒక లోహపు అద్దం, నాణేలు – అనబడే ఏర్పాటు చేయడానికి అనుమతిని ఇచ్చారు.





ఆ తరువాత మాస్టర్‌గారు వారందరికీ సిట్టింగ్ ఇచ్చారు. ఆ తరువాత సో॥కృష్ణ ఒక చిన్న ప్రసంగాన్ని చేసారు. అక్కడున్న విషుక్కణి వస్తువులలో ఉన్న అద్దాన్ని చూసి, మనం అద్దంలో చూసినప్పుడు, మనలో ఉన్న మాస్టర్‌ను మనం చూడాలని ఆయన అన్నారు. ఆ తరువాత అక్కడ ఉన్న సోదరీసోదరులందరికీ మాస్టర్‌గారు 'విషుకైనీత్తం' (విషునాడు పారంపర్యంగా కుటుంబంలోని పెద్దలు కుటుంబ సభ్యులకు ఇచ్చే కానుక) ఇచ్చారు.

## ఆదివారం, 20 ఏప్రిల్ 2014

మాస్టర్‌గారు మెడిటేషన్ హాల్‌లో సత్సంగ్ నిర్వహించారు. ఉదయం 7 గం॥ 10 నిమిషాలకు ఆయన హాలోకి వచ్చి దాదాపు పది నిమిషాలు ఓపికతో వేచి ఉండి ఆ తరువాత సత్సంగ్ ఆరంభించారు. సత్సంగ్ తరువాత ఆయన మూడు వివాహాలను సుసంపన్నం చేసారు. సత్సంగ్ తరువాత సాధారణంగా చేసే ప్రకటనల చివరలో ప్రకటన కర్త "మాస్టర్‌గారు హాల్‌ను వదలి వెళ్ళే వరకూ దయచేసి అందరూ కూర్చునే ఉండండి" అన్న అభ్యర్థన చేయడం సాధారణమైన ఆనవాయితి. ఇలా ప్రకటించకపోవడంతో, మాస్టగారు సో॥ ప్రకాష్‌ను పిలచి ఆ విషయాన్ని ప్రకటించమని చెప్పారు. తమ కాటేజ్‌కి తిరిగి వెళ్ళిన తరువాత కాసేపు గీతా పఠన కార్యక్రమాన్ని విని ఆపై విశ్రాంతి తీసుకొన్నారు.

## గల్ఫ్ సదస్సు : 25 – 30 మార్చ్ 2014

గల్ఫ్ దేశాలనుండి వచ్చిన దాదాపు 400 మంది అభ్యాసీలు, వారి 100 మంది పిల్లలు ఈ సదస్సులో పాల్గొన్నారు. 25వ తేదీ నాడు సో॥ కమలేష్ గారు తొమ్మిది గంటలకు సత్సంగ్ నిర్వహించి, సాధనకు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ చేసిన ఒక ప్రసంగంతో సదస్సును ప్రారంభించారు. ప్రతి ఉదయమూ ఒక ప్రసంగం, ప్రతి సాయంత్రము వివిధ అంశాలపై దృశ్య వివరణలతో (ప్రెజెంటేషన్) సదస్సు సాగింది. 29వ తేదీనాడు సో॥ కమలేష్ సదస్సులో పాల్గొన్నవారందరినీ ఉద్దేశించి ముగింపు ప్రసంగం చేస్తూ, క్రమపద్ధతిలో సాధన చేయడం ఎంత అవసరమో చెప్పారు. ఆ సందర్భంలో ఆయన 'ఎగ్రిగోర్' – ఒక సామూహిక స్పందన గురించి వివరించారు. ఈ సామూహిక స్పందన ద్వారా ఒక ఉన్నతంగా చైతన్యవంతమైన మానవ జాతి ఎలా రాగలదో, ప్రపంచం ఏ విధంగా మెరుగుపడగలదో ఆయన వివరించారు. 30వ తేదీ నాటి సత్సంగ్ తరువాత, మాస్టర్‌గారికి జ్వరంవల్ల అస్వస్థత, నీరసం ఉన్నప్పటికీ డాక్టర్ల సలహాను ఖాతరు చేయకుండా ఆయన అభ్యాసీలనందరినీ కలిసారు.

## యూరోపియన్ ప్రిఫెక్ట్‌ల సదస్సు, మణపక్కం,

15 – 20 ఫిబ్రవరి 2014

దాదాపు అన్ని యూరోపియన్ దేశాల నుండి వచ్చిన సుమారు 310 మంది అభ్యాసీలు, వారిలో లోతైన పర్యాలోచనలోనికి తీసుకువెళ్ళిన సదస్సులో పాల్గొన్నారు. మాస్టర్‌గారు నాజూకువృత్తుల్లో, నిష్ణాతులైన వారు ఎలా తమ పనుల్లో అనుభవజ్ఞులై ఉండాలో, నాజూకైన, అద్భుతమైన, ఖచ్చితమైన ప్రమాణాలున్న సరైనవాటిని సృష్టించడానికి వారికి అనుభవంతోపాటు చేస్తున్న పనిని ప్రేమతో చేయడం అలవడాలి. శ్రద్ధ లేకుండా చేయబడినదానికీ, ప్రేమతో, శ్రద్ధతో చేయబడిన వాటి మధ్య ఉన్న తేడాను మాస్టర్‌గారు వర్ణిస్తూ సర్వోత్కృష్టంగా పనిచేయడం గురించి తెలిపారు.

సో॥ కమలేష్ ఇచ్చిన ఇతర ప్రసంగాలలో, తనను తన కంటే ఇతరులను ఎక్కువగా ప్రేమించిన లాలాజీ గారి పైఖరుల గురించి, బాబూజీ గారిలో అతి సూక్ష్మస్థాయిలో ఉండిన చేతనను, సున్నితత్వాన్ని గురించి సదస్సులో పాల్గొన్న వారికి గుర్తు చేసారు. పాల్గొన్న ప్రిఫెక్ట్‌లు కూడా చిన్న సమూహాలలో సమయాన్ని వెచ్చించి, తమ మతపరమైన గతం వారిపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతోంది అన్న విషయంపై చర్చించారు.

ఒక పురాతనమైన చిత్రాన్ని దాని పూర్వ స్థితిలోకి తీసుకు రావడానికి ఎంత సున్నితంగా, నేర్పుతో జాగ్రత్తతో పని చేయాలో అలా తమపై పని చేసి మాస్టర్‌గారు ఎంతో స్ఫూర్తిని ఇచ్చారని పాల్గొన్న ప్రతి ఒక్కరు అనుభూతి చెందారు. సహజ మార్గంలో, దారి తెలియక నైరాశ్యతలో ఉన్న వారిని, వారి అసలైన, దివ్య స్థితిలోకి తీసుకురాగల ఒక గొప్ప అద్భుతమైన అవకాశం ఉంది.

> **"మనిషి తన దృష్టిని తన అంతరాత్మవైపు కేంద్రీకృతం చేసి ఉన్నప్పుడు మాత్రమే అతను నిజమైన మనిషి అవుతాడు. నిజమైన సత్‌తత్వ సాధన ఈ సూక్ష్మ సూత్రంపైనే ఆధారపడి ఉంది. దీన్ని అవలంబించే వారు, దేన్నుంచైతే సర్వ సృష్టి దానంతట అదే ఉత్పన్నమై జాలువారుతుందో, ఆ స్థితిలో తమ స్థానాన్ని స్థిరమైనదిగా చేసుకొంటారు. ఇంకో విధంగా చెప్పాలంటే, అతను అనంతమైన మూలానికి తనను అనుసంధానం చేసుకొంటాడు. అప్పుడిక మిగిలిందల్లా ఆ స్థితి వ్యాప్తి చెందడమే; దాన్ని సాధించడానికి, సూచింపబడిన అభ్యాసం (సాధన) చాలు."**
>
> *బాబూజీ మహారాజ్,*
> కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామచంద్ర, సం 2 పే. 59

# సహజ మార్గ విస్తరణకోసం





## అహ్మదాబాద్, గుజరాత్

మార్చ్ 7 వ తేదీ సాయంత్రం 5:30 కు భారతీయ యోగ సంస్థాన్ వారు జాగర్స్ పార్కులో యోగా విద్యా విద్యార్థుల కోసం "ఆరోగ్యవంతమైన జీవితం కోసం సంతోషంగా జీవించండి" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంస్థను ఒక అభ్యాసి నిర్వహిస్తున్నారు.
సో॥ డా. వినోద్ అగర్వాల్ మరియు సో॥ భద్రేష్ ఈ కార్యక్రమంలో "ధ్యానం యొక్క ఆవశ్యకత", "మానవ జీవితం లో గురుదేవుల పాత్ర", "సహజ మౌలికాంశాలు" వంటి విషయాల మీద ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 49 మంది సంస్థపై ఆసక్తి వ్యక్తం చేశారు. వారు అడిగిన ప్రశ్నలకి ప్రశిక్షకులు సమాధానాలు చెప్పారు.

## తాడిపత్రి, అనంతపురం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

కడప, తాడిపత్రి కేంద్రాలలో మార్చ్ నెలలో వివిధ కళాశాలల్లో నిర్వహింపబడిన ఓపెన్ హౌస్‌లలో చాలా మంచి ప్రతిస్పందన వచ్చింది. 275 మందికి పైగా విద్యార్థులు సాధన మొదలు పెట్టడానికి ఆసక్తి చూపించారు. వీరిలో 170 మంది సహజ మార్గ సాధనకు పరిచయం చేయబడ్డారు. వీరిలో 120 తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలకు చెందినవారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20 మంది ప్రశిక్షకులు వీరిని సహజమార్గ సాధనాకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రశిక్షకులు, స్వయంసేవకులు ఔత్సాహికుల్లోని సంసిద్ధతను, అక్కడ వికసిస్తున్న మాస్టర్‌గారి పనిని అనుభూతి చెందారు. తాడిపత్రిలోని ఒక కళాశాల యాజమాన్యం పరిచయాత్మక సిట్టింగ్‌లకోసం, ఇంకా బుధవారం సత్సంగ్ నిర్వహించుకోవడానికి ఒక గదిని కేటాయించారు. 18 ఏళ్ళ వయసులోపు విద్యార్థులు తమ వయసు కారణంగా సాధన ప్రారంభించ లేకపోయినందుకు కొంత నిరాశ చెందారు.

## కడప

డెంటల్, ఇంజనీరింగ్, పి.జి కళాశాలలు, స్థానిక బ్యాంక్, యోగా కేంద్రాలలో సదస్సులు నిర్వహించారు. ప్రత్యేకించి కళాశాలల్లో జరిగిన ఓపెన్ హౌస్‌లు ఎంతో బాగా జరిగాయి. దాదాపు యాభై మంది విద్యార్థులు సహజమార్గ సాధన ప్రారంభించడానికి ఉత్సాహం చూపించారు. కడప జిల్లా పులివెందుల ఆశ్రమంలో జరిగిన ఓపెన్ హౌస్ కూడా చాలా బాగా జరిగింది. వేంపల్లె, పులివెందుల, కడప, తాడిపత్రి, హైదరాబాదు నుండి వచ్చిన ప్రిఫెక్ట్‌లు సిట్టింగ్‌లు ఇచ్చారు, RTPP, కదిరి, హైదరాబాద్ నుండి వచ్చిన కొంతమంది అభ్యాసీలు ఈ సందర్భంలో సహాయం చేశారు.

## కోరుట్ల, మెట్‌పల్లి కేంద్రాలు, ఉత్తర ఆంధ్ర ప్రదేశ్

సో॥ కొత్తపల్లి మధు గారు (జోనల్ ఇన్-చార్జ్) తమ జట్టు సభ్యులతో కలసి ఉత్తర ఆంధ్ర ప్రదేశ్ పర్యటన చేస్తూ, జగిత్యాలలోని స్థానిక ప్రశిక్షకులతో కలిసి జగిత్యాలకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోరుట్ల, మెట్‌పల్లిలలో రెండు క్రొత్త కేంద్రాలను ప్రారంభించారు. వారి తిరుగు ప్రయాణంలో ఒక టీ దుకాణం దగ్గ ఆగి ఉన్నప్పుడు ఆ జట్టు సభ్యులందరూ, మాష్టర్ గారి కృప వల్ల ఆ ప్రాంతంలో మరి కొన్ని క్రొత్త కేంద్రాలు రావాలని ప్రార్థించారు. ఆ క్రొత్త ప్రాంతంలో, ఒక నెల రోజుల్లోనే, సో॥ మంచాల కృష్ణ గారు క్రొత్త ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. సో॥ కృష్ణా రావు గారు కోరుట్లలో సహజమార్గాన్ని పరిచయం చేశారు. ఇరపై మంది సహజ మార్గ సాధనను ఆరంభించారు. సో॥ సింగమ రాజు గారు క్రొత్తగా సహజ మార్గంలో చేరిన పది మంది అభ్యాసీలకు స్వాగతం చెప్పారు. ఇదే స్ఫూర్తితో జగిత్యాల, కొత్తగూడెం, కరీమ్‌నగర్, సిద్దిపేట కేంద్రాలలో










నిర్వహించిన ఓపెన్ హౌస్‌లలో దాదాపు వంద మంది సాధనను ఆరంబించారు. ఎప్పటిలాగే హృదయపూర్వకంగా చేసిన ప్రార్థన నిజంగా పని చేస్తుందన్నది మళ్ళీ నిరూపించబడింది.

## పాలక్కాడ్, కేరళ

సోదరి శ్యామలా మీనన్ ద్వారా, పలక్కడ్ ఆశ్రమానికి ఒక ఇరవై ఐదు కిలోమేటర్ల దూరంలో ఉన్న వడవన్నూర్ లోని నాయర్ సేవా సంస్థలో ఒక ఓపెన్ హౌస్ నిర్వహించబడింది. కొందరు అభ్యాసీలతో కలిపి మొత్తం 23 మంది పాల్గొన్నారు. సెంటర్ ఇన్-చార్జ్ అయిన సో.॥ కె.టి కృష్ణన్ గారు "మతము ఆధ్యాత్మికత" అన్న విషయంపై మాట్లాడి మానవ జీవితంలో ఆధ్యాత్మికత యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సో.॥ మురళీధరన్ గారు 'మానవ జీవితపు ఉద్దేశ్యం' గురించి మాట్లాడుతూ లక్ష్య సాధనలో ఆధ్యాత్మికత యొక్క పాత్ర గురించి వివరించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఓపెన్ హౌస్ ముగిసింది.

## ఖరగ్‌పూర్, పశ్చిమ బెంగాల్

ఖరగ్‌పూర్‌కు దగ్గర ఉన్న రూప్‌నారాయణపూర్ లోని టాటా హిటాచీ కర్మాగారం లోని 75 మంది ఉద్యోగస్తులకోసం మార్చి 8 న ఓపెన్ హౌస్ నిర్వహించారు. సోదరి శ్రీలత గారు సమన్వయ పరచగా, సోదరి చందర్‌కాంత్ అరోరా, సో॥ సి.యస్.ఆర్ మూర్తి, సో॥ బి. బి. బేరా మరియు ఇతర స్వయంసేవకులు దీన్ని నిర్వహించారు. వక్తలు తమ ప్రసంగాలలో సమతుల్య జీవనానికి ఉన్న ఆవశ్యకత గురించి, ఆధ్యాత్మికత ద్వారా సమతుల్యతను ఎలా సాధించ వచ్చు అన్నదాన్ని తెలియజేశారు. తరువాత సాధనా విధానాన్ని గురించి క్లుప్తంగా వివరించారు. ఈ ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న వారందరినీ ఖరగ్‌పూర్ కేంద్రానికి వచ్చి అక్కడ నెలకొని ఉన్న ప్రశాంత ఆధ్యాత్మిక వాతావరణాన్ని అనుభవించ వలసిందిగా ఆహ్వానించారు.

## మైసూర్, కర్ణాటక

ఫిబ్రవరి లో మిషన్ జాయింట్ సెక్రెటరీ, సో.॥ ఏ. పీ. దుర్రై గారు మైసూర్ లోని కర్ణాటక పోలీస్ ఎకాడమీని సందర్శించారు. వారి పర్యటనలో భాగంగా 16, 17 తారీకుల్లో రెండు ఓపెన్ హౌస్‌లు నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్‌లలో అక్కడ శిక్షణలో ఉన్న 120 మంది సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు; వారిలో 33 మంది సహజమార్గ సాధనకు పరిచయం చేయబడ్డారు. మిగిలిన వారు, అక్కడి ఇతర సిబ్బంది ఏప్రిల్ చివరిలోపల పరిచయం చేయబడతారు. శిక్షణలో ఉన్నవారు ఇంకా ఎనిమిది మాసాలు అక్కడే శిక్షణలో ఉంటారు. వారికోసం అకాడమీ ఆవరణలోనే ఆదివారపు సత్సంగ్ నిర్వహణ, వ్యక్తిగత సిట్టింగ్‌లు వీలుపడేలా ఏర్పాటు చేశారు. శిక్షణ తరువాత వీరందరూ కర్ణాటక లోని వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం లో మైసూరు ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది ప్రశిక్షకులు పాల్గొన్నారు.

## తమిళ్‌నాడు

తమ పర్యటనలో భాగంగా సో॥ ఏ. పీ. దుర్రై గారు తమిళ్‌నాడులోని తంజావూర్, తూత్తుకుడి, తిరునల్‌వేలి జిల్లాలలో, మార్చి పదహారు నుండి ఇరవై ఒకటి వరకు పర్యటించి, వివిధ కేంద్రాలలోని అభ్యాసీలతో సంభాషించారు. కొన్ని ఓపెన్ హౌస్‌లు నిర్వహించారు.

తంజావూరుకి పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ చక్కెర కర్మాగారానికి చెందిన ఉద్యోగస్తుల క్లబ్‌లో ప్రశిక్షకులు సో.॥ సుబ్రమణియన్, సో.॥ మురుగరాసన్ కలిసి ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్‌లో అక్కడి ఉద్యోగస్తులు వారి కుటుంబ సభ్యులతో కలిపి దాదాపు 35 మంది పాల్గొన్నారు. వెంటనే ఐదు పరిచయ సిట్టింగులు ఇవ్వబడ్డాయి. తంజావూరు కి చెందిన పెట్రి ఐ.ఎ.యస్ స్టడీ సర్కిల్‌లో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

తూత్తుకుడి లోని వి.వొ.సి ఎడ్యుకేషన్ కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణలో ఉన్న 120 మంది హాజరయ్యారు. స్పిక్‌నగర్ కి దగ్గరలోని ముత్యాపురంలో ఇరవై మంది ఆడవాళ్ళు ప్రసంగాన్ని విన్నారు. వారిలో ఐదుగురు సాధన ప్రారంభించారు.

శ్రీవైకుంఠంలో ఉన్న కే.జి.యస్ ఆర్ట్స్ కళాశాల, వడకాంగుళంలో అరుళ్ ఇంజనీరింగ్ కళాశాల, రాజాస్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లు ఓపెన్ హౌస్‌లకు వేదికలయ్యాయి.

తిరుచెందూర్ – ఉదంగుడిల మధ్యలో ఉన్న కచనవిలై లోని సర్వైట్ కాన్వెంట్, పాఠశాలలో ప్రిఫెక్ట్ సోదరి అక్విలినా గారు క్రీస్తు బోధనల నుండి సహజమార్గ సాధనకు మారడంపై ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఐదుగురు సన్యాసినులు సహజ మార్గ పరిచయ సిట్టింగ్ తీసుకున్నారు.

ఉదంగుడి ఉప కేంద్రం లో సో.॥ ముత్తుక్రిష్ణ గారి ఇంట్లో ఐదు పరిచయ సిట్టింగ్‌లు ఆ తరువాత ఓపెన్ హౌస్ జరిగాయి. వడకాంగుళం ఆశ్రమంలో పది మంది అతిథులు ఓపెన్ హౌస్‌లో పాల్గొన్నారు. జోనల్ ఇన్-చార్జి సో॥ రామనాథన్, స్థానిక ప్రశిక్షకులు సోదరి మీరా శంకర్, సో॥ రామ్‌దాస్, నల్లాయిరామ్, కృష్ణరాజన్ గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాజమండ్రి, ఆంధ్ర ప్రదేశ్



రాజమండ్రిలో నూతనంగా నిర్మించిన ఆశ్రమంలో ఏప్రిల్ 14 న ఆంధ్ర, కోస్తా ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఇరవైరెండు మంది ప్రశిక్షకులు సమావేశమయ్యారు. ఈ సమావేశం జోనల్ ఇన్–చార్జి సో॥ యం. ఆదినారాయణ గారి ఆధ్వర్యంలో జరిగింది. సిట్టింగ్ ఎలా ఇవ్వాలి అనే విషయం మీద మాస్టర్‌గారు చేసిన ప్రసంగం (వీడియో) ప్రదర్శించిన తరువాత సత్సంగ్‌తో సమావేశం ప్రారంభమయ్యింది. సో॥ ఆదినారాయణ గారు మంచి ప్రశిక్షకులుగా, మంచి కార్యకర్తగా మాస్టర్‌గారిని సేవించాలని సూచించారు. పిల్లలు, యువకులని ఆశ్రమ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడానికి ఎలా ఆకర్షించాలి, ఎలా ఉత్సాహపరచాలి అన్నదానిపై సూచనలు చేశారు. కొందరు సోదరులు మంచి ప్రిఫెక్ట్‌గా బాగా పని చేయడానికి తమకు తెలిసిన కొన్ని చిట్కాలను పంచుకొన్నారు. పిల్లల కార్యక్రమాల మీద వారు విజయవంతంగా చేసిన ప్రయోగాలను గురించి కూడా తమ అనుభవాన్ని అందరితో పంచుకొన్నారు. తరువాత ప్రిఫెక్ట్‌లు ఒకరికొకరు వ్యక్తిగత సిట్టింగ్ ఇవ్వడం జరిగింది. సిట్టింగ్‌ల సమయంలో వారు గమనించిన వివరాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. గొప్ప గూఢార్థం ఉన్న (ఎసోటెరిక్) చిహ్నానికి సంబంధించిన విస్పర్స్ సందేశాలను చదివి, లోతుగా ఆలోచించడం కోసం అందరికీ పంచిపెట్టారు. ఈ సమావేశం ఎంతో ఉపయోగకరంగా, సమర్థవంతంగా జరిగింది. ఈ సమావేశం సత్సంగ్ తో ముగిసింది.

## జస్వంత్‌ఘఢ్, నాగౌర్ జిల్లా, రాజస్థాన్

ఏప్రిల్ 6 న జస్వంత్‌ఘఢ్, లడ్నున్, డిడ్వానా, సుజన్‌ఘఢ్ కేంద్రాల నుండీ, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారు తొంభై మంది అభ్యాసీలు అసావా అతిథి గృహంలో సమావేశమయ్యారు. జోనల్ ఇన్–చార్జ్ అయిన సో.॥ వికాస్, జోధ్‌పూర్‌కు చెందిన సో.॥ అనిల్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సత్సంగ్ తరువాత మాస్టర్‌గారి



వీడియో ప్రదర్శింపబడింది. అల్పాహారం తరువాత ఒక భజన ఆలాపించబడింది. ఆ తరువాత సత్యోదయం (ఆడియో పుస్తకం) నుండి ఒక అధ్యాయాన్ని వినిపించారు. అభ్యాసీలను నాలుగు జట్టులుగా విభజించి అప్పుడే వినిపించబడిన అధ్యాయానికి సంబంధించిన ప్రశ్నలు, సహజమార్గానికి సంబంధించిన ప్రశ్నలు అడిగారు. చాలా మంది అభ్యాసీలు తమ వ్యక్తిగత అనుభవాలకి సంబంధించిన ప్రశ్నలకి సమాధానాలు పొందారు.

## అహ్మదాబాద్, గుజరాత్

వ్యవసాయ కుటుంబాల సేవధ్యానికి చెందిన కొందరు సోదరులు, ఒక జట్టుగా, అహ్మదాబాద్‌లోని అదలజ్ ఆశ్రమంలో ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయలు పండించడానికి తమ సేవలను అందించారు. అభ్యాసీలందరికి ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడని, తాజా కూరలు అందించడం దీని ఉద్దేశ్యం. ఇక్కడ పండించిన కూరగాయలు ఆదివారాలు ఇంకా ఇతర సందర్భాలలో ఆశ్రమంలో ఉపయోగ పడుతున్నాయి. పిల్లలకి కూరగాయల మొక్కలు పెంచడంలో ఆ స్వయంసేవకులు శిక్షణ ఇచ్చారు. వీరి కష్టానికి ఫలితంగా ఆశ్రమంలో ఒక చక్కటి కూరగాయల తోట ఏర్పడింది.

## వరంగావ్, మహారాష్ట్ర

ఏప్రిల్ ఆరవ తేదీన వరంగావ్‌, భూసవాల్, ఖిర్డి, దీప్‌నగర్, జల్‌గావ్, ధూలే ప్రాంతాలనుండి వచ్చిన సుమారు యాభై ఐదు మంది అభ్యాసీలు ఒక పూట కార్యక్రమంలో పాల్గొన్నారు. దశ నియమాలు, వ్యక్తిత్వ వికాసంపై పరస్పర చర్చా కార్యక్రమం అయిన తరువాత, "ఒక అరుదైన అవకాశం" (A Rare Opportunity) వీడియో ప్రదర్శన జరిగింది. ఓపెన్ హౌస్, పిల్లల కార్యక్రమం కూడా ఈ సందర్భంగా జరిగాయి. ప్రతినిత్యం సహజమార్గ సాధనతో సరళంగా ప్రభావితంగా ఆలోచనలు మంచి దారిలో మళ్ళించడం వంటి విషయాలమీద చర్చ జరిగింది.





## వి.బి.ఎస్.ఇ కార్యక్రమం – సూరత్, గుజరాత్





తమ సెంటర్లో 'విలువలపై ఆధారితమైన విద్యా విధానాన్ని ఆరంభించే ప్రక్రియలో భాగంగా, ఏప్రిల్ 12వ తారీకున, సూరత్ కేంద్రం వారు తల్లిదండ్రులకోసం "విద్యావిధానంలో విలువల అవసరం"అనే కార్యక్రమాన్ని, రేడియంట్ అకాడమీ, ఉమ్రా, పిప్లోడ్‌లో, నిర్వహించారు. 120 మంది తల్లిదండ్రులు, ప్రిన్సిపల్, ట్రస్టీ, ఇతర పాఠశాల సిబ్బంది, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్పిరిచువల్ హైరార్కి పబ్లికేషన్ ట్రస్ట్ (ఎస్.పి.హెచ్.టి) వారు తయారు చేసిన "విలువల ఆధారిత విద్య" పై క్రొత్త పాఠ్య ప్రణాళికను, తొమ్మిదవ తరగతి విద్యార్థుల కోసం జూన్ 2014 నుండి మార్చ్ 2015 వరకు, ప్రవేశపెట్టనున్నారు. ఈ కార్యక్రమానికి, తల్లిదండ్రుల నుండి మంచి ప్రతిస్పందన వచ్చింది. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు కీలకమైన పాత్ర వహిస్తారు కాబట్టి, ఈ విద్యా కార్యక్రమాలను తల్లిదండ్రులకోసం కూడా నిర్వహించాలని, వారిలో కొంతమంది అభ్యర్థించారు.

## యూ–కనెక్ట్ – జైపూర్, రాజస్థాన్

యూ–కనెక్ట్‌పై దృష్టి సారించడానికి మొదటి కార్యక్రమం, జైపూర్ లోని ఆర్చ్ పాయింట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో నిర్వహించబడింది. వక్తల, పాల్గొన్న పది మంది పరిచయాలతో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. తరువాత జరగాల్సిన పదహారు సెషన్స్‌లో అనుసరించవలసిన నియమాలను తయారు చేయమని, ఉపన్యాసకులైన డా. ఆశిష్ జోహ్రి గారు పాల్గొన్నవారిని ఆహ్వానించారు. అనంతరం, ఆయన వర్ణించిన "అడవి బాతు" కథ, జీవితంలో సరైన సమయంలో సరైన పనులు చేయడంలో ఉన్న ఆవశ్యకతను గురించి ఆలోచింపజేయడానికై పాల్గొన్నవారిని ప్రేరేపించింది. కథ ముగిసిన తరువాత పాల్గొన్నవారి ఆధ్యాత్మిక అభివృద్ధి పెంపొందించే కొన్ని ప్రశ్నలు, అడగడం జరిగింది. ఉదాహరణలద్వారా, ప్రశ్నలద్వారా, ఆధ్యాత్మిక జీవనవిధానాన్ని అనుసరించవలసిన ఆవశ్యకతను సో॥ ఆశిష్ నొక్కివక్కాణించారు. పరస్పర సంభాషణావిధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఎంతో సంతుష్టులై కనిపించారు.

## వాలంటీర్ల సెషన్ – ముంబై

ఫిబ్రవరి పంతొమ్మిదవ తారీఖున సుమారు నలభై మంది అభ్యాసీలు ఉదయగిరి, ముంబై లో ఉన్న సోదరి. శుభ్దా నాయక్ గారి నివాసంలో సమావేశమయ్యారు. పిట్ట కథలతో, దృష్టాంతాలతో తన వ్యక్తిగత అనుభవాలతో, సో॥ మోహన్ దాస్ హెగ్డే గారు "వాలంటీర్ వర్క్" అంశంపై ప్రసంగించారు. అందరూ సేవ ద్వారా ప్రేమను పెంపొందించుకోవాలని, మాస్టర్‌గారితో సహకరిస్తూ వారి సందేశాలను, బోధనలను అందరికీ చేరవేసేవిధంగా తయారవ్వాలనీ అన్నారు. మొదటగా పరస్పర సహకారం, కమిటీల ఏర్పాటు చేయడం అన్నవి ఈ కార్యక్రమంలోని మొదటి మెట్టు కాగలవని ఆయన ప్రతిపాదించారు. నెలకొక్కసారి గ్రూప్ లోని వాలంటీర్లు కొంతమంది తమ సమూహంలోని ప్రతీ ఒక్కరికి ఫోన్ చేసి, "నేను మంచి అభ్యాసిగా ఎలా తయారు కాగలను?, ఇంకా బాగా ఎలా సేవ చెయ్యగలను? అలా చేయడం ప్రారంభించానా?" అనే ప్రశ్నలకు సమాధానమివ్వమని అడగాలని ఆయన సూచించారు.

## శ్రీనగర్

మార్చ్ 28 – 31 తేదీల్లో జమ్ము సెంటర్ నుండి శ్రీనగర్ వచ్చిన ఒక బృందం, గ్రూప్ సెంటర్ సి.ఆర్.పి.ఎఫ్ కేంప్, బాదామి బాగ్‌లో ధ్యానం, నిర్మలీకరణలపై జి.ఐ.టి.పి కార్యక్రమాన్ని నిర్వహించింది. కర్ఫ్యూలు, బంధ్‌లు నిత్య వ్యవహారంగా అట్టుడికే శ్రీనగర్‌లో, ఇది మొట్టమొదటిసారిగా నిర్వహించబడిన కార్యక్రమం.

దాదాపు 35 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఇందులో చాలా మంది భారత దేశం నలుమూలలనుండి వచ్చిన సి.ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ఉన్నారు. జోన్ 11–ఏ ఇన్–చార్జ్, జమ్ము సెంటర్ కు చెందిన సో॥. సురీందర్ శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జమ్ము సెంటర్ కు చెందిన ప్రిఫెక్ట్ సో॥. జుగల్ కిషోర్, సోదరి అశ్విని ఠాకూర్‌లు కలసి జి.ఐ.టి.పి కార్యక్రమాన్ని నిర్వహించారు.





## యువత కార్యక్రమాలు



### భిల్వారా, రాజస్థాన్

ఫిబ్రవరి చివరి ఆదివారం, ఉదయం ధ్యానం అయిన తరువాత సుమారు 20 మంది యువ అభ్యాసీలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. "నిత్య జీవితంలో మన ప్రవర్తనను ఎలా అభివృద్ధి చేసుకోవాలి" అనే అంశంపై సో॥ కమలేష్ పటేల్ గారు లాలాజీ గారి జన్మదినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశం నుండి కొన్ని భాగాలు, ఒక సోదరి యధాతథంగా పేర్కొన్నారు. సహజ మార్గంలో చేరిన తరువాత తమ తమ జీవితాలలో వచ్చిన మార్పులను గురించి అభ్యాసీలు తమ అభిప్రాయాలను ఒకరితో ఒకరు పంచుకొన్నారు. ఎవరైతే సాధన పరంగా కష్టాలనెదుర్కొంటున్నారో, వారికి "సహజ్ మార్గ మౌలికాంశాలు" అనే పుస్తకాన్ని చదవమని, వ్యక్తిగత సిట్టింగ్ కు వెళ్ళినపుడు వారి వారి ప్రిఫెక్ట్లతో చర్చించమని సలహా ఇవ్వడం జరిగింది.

మార్చ్ 30వ తారీకున యువతకై ఇంకొక సమావేశం ఏర్పాటు చేయబడింది. క్రొత్త అభ్యాసులకు భండారాల పట్ల అవగాహన కలిగించేందుకు వివరణ ఇవ్వడం జరిగింది. అంతకుముందు భండారాలకు హాజరైన అభ్యాసీలు తమ తమ అనుభవాలను అందరితో పంచుకొన్నారు. తమ తమ కేంద్రాలలో, రాబోయే బాబూజీ మహరాజ్ గారి జన్మదిన ఉత్సవాలను జరుపుకోవడానికి సన్నాహాలు ప్రారంభిచబడ్డాయి; అన్ని పనులు సక్రమంగా చేయడానికి ప్రాథమిక ప్రణాళికలను చర్చించడం జరిగింది. వివిధ వాలంటీర్ పనులలో పాల్గొనేందుకు అభ్యాసీలు తమ పేర్లను నమోదు చేసుకొన్నారు.

### వారణాసి, ఉత్తర ప్రదేశ్

వారణాసి సెంటర్లో ఎనిమిది మంది ప్రిఫెక్ట్లు, ఐదుగురు ఫెసిలిటేటర్లు, పది మంది వాలంటీర్లు, పన్నెండు మంది యువ అభ్యాసీలతో, ఏప్రిల్ 12 – 14 తేదీలలో ఒక 3–రోజుల సెమినార్ నిర్వహించబడింది. మొదట, అందరికీ వ్యక్తిగత సిట్టింగ్స్ ఇవ్వబడ్డాయి. "ప్రేమ – క్రమశిక్షణ", విధేయత, సేవ, మాస్టర్గారి పట్ల అంగీకార భావన, దశ నియమములు, సహజ మార్గంలో యువత పాత్ర అనే అంశాలపై చర్చలు జరుపబడ్డాయి. "ఆధ్యాత్మికత ఎందుకు?" అన్న అంశంపైన, వివిధ సంస్థలైన ఎల్.ఎమ్.ఓ.ఐ.ఎస్, సి.ఆర్.ఇ.ఎస్.టి, ఎస్.ఎమ్.ఎస్.ఎఫ్, ఎస్.హెచ్.పి.టి మరియు రిట్రీట్ సెంటర్ల పై దృశ్యవివరణలు ఇవ్వబడ్డాయి.

పాల్గొన్న వారందరికి మిషన్ పుస్తకాలను ఇచ్చి, ఇవ్వబడిన అంశమును దృశ్య రూపణతో ప్రజెంట్ చెయ్యమని అడగడం జరిగినది. "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్","ప్రాక్టీస్ మేక్స్ అజ్ పెర్ఫెక్ట్","లవ్ బిగిన్స్ ఎట్ హోమ్" మరియు "ది ఫ్రూట్ ఆఫ్ ప్రాక్టీస్ ఈజ్ స్వీట్" అనే అంశాలపై లఘునాటికలు ప్రదర్శింపబడ్డాయి. తరువాత వాలంటీర్ వర్క్లో రెండు గంటలు గడిపారు. గురువర్యుల ఉపన్యాసాలు, "గోల్డెన్ సైలెన్స్", సామూహిక ధ్యానం కూడా ఈ కార్యక్రమంలో పొందుపరచబడ్డాయి. చివరిలో, పాల్గొన్నవారందరు, కార్యక్రమంలో తాము పొందిన అనుభవాలను పంచుకొన్నారు.




### జోనల్–ఇన్–చార్జ్ పర్యటన: మొరాదాబాద్, ఉత్తర ప్రదేశ్

ఏప్రిల్ పమూడవ తేదీన సో.॥ అశోక్ గర్గ్ (జోనల్–ఇన్–ఛార్జ్), మొరాదాబాద్ ఆశ్రమాన్ని సందర్శించారు. సత్సంగ్ నిర్వహించిన తరువాత, ఆయన భండారాలకు హాజరవ్వడంయొక్క ఆవశ్యకతను, సహజ మార్గంలో సాధన యొక్క ప్రాముఖ్యతను నొక్కివక్కాణించారు. తరువాత, ప్రిఫెక్ట్ల సమావేశానికి అధ్యక్షత వహించి, సెంటర్ అభివృద్ధికి సంబందించిన భవిష్య ప్రణాళికలను గూర్చి చర్చించారు. "ఆశ్రమ్ మేనేజ్మెంట్ కమిటీ" సమావేశంలో పాల్గొని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ఆశ్రమాన్ని నిర్వహించడంలో ఉన్న మెళకువలను ఉద్ఘాటించారు.

### జోనల్–ఇన్–చార్జ్ దక్షిణ తమిళనాడు పర్యటన: మనమదురై

ఫిబ్రవరి ఇరవై మూడవతేదీన మనమదురై, శివగంగ, కరైకుడి, పరమకుడి రామనాథపురం సెంటర్లనుండి వచ్చిన సుమారు నూట ముప్పైమంది అభ్యాసీలతో, ఒక పూర్తి రోజు కార్యక్రమం జరిగింది. ఉదయం సత్సంగ్ , అల్పాహారం అయిన తరువాత అభ్యాసీలు ఏడు గ్రూపులుగా విడిపోయారు. సహజ మార్గపు అంశములైన ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన, సేవ, గురువర్యుల పట్ల ప్రేమ, శీలనిర్మాణము వంటి వివిధ అంశాలలోంచి ఒక అంశాన్ని ఒక్కొక్క గ్రూపుకు ఇవ్వడం జరిగింది. ఆ అంశముపై తమ గ్రూప్లో చర్చించుకొన్న తరువాత, ఒక్కొక్క గ్రూపునుండి, ఒక అభ్యాసి, తన గ్రూప్ వారు వెలిబుచ్చిన అభిప్రాయాలను వివరించారు.

సో॥ రామనాథన్ మాట్లాడుతూ, ప్రతీ అభ్యాసి సహజ మార్గపు నియమములను స్పష్టంగా అర్థం చేసుకోవాలని, తమ జీవితాలను గురువర్యులు ఆకాంక్షించినట్లుగా, సాధారణమైన, సహజమైన పద్ధతిలో గడపాలని సూచించారు.

చిన్నారులు ఒక నాటకాన్ని, గత సంవత్సరం బాబూజీ జన్మదిన ఉత్సవాల సందర్భంగా తిరుప్పూర్ చిల్డ్రన్ సెంటర్లో మొట్టమొదటి సారిగా నిర్వహించిన కార్యక్రమాలను ప్రదర్శించారు.

మధ్యాహ్న భోజనానంతరం, ఒక గంట సేపు జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం, అభ్యాసీల హృదయాలలో, సహజ మార్గంపై అవగాహనను మరింత లోతుగా చేసి బలపరిచింది. సాయంత్రపు సత్సంగ్తో, కార్యక్రమం ముగిసింది.





## రాయచూర్, కర్నాటక

ఏప్రిల్ 5, 6 తేదీలలో, బెంగుళూర్ నుండి వచ్చిన సో. వెంకట రావు టీమ్, "మిషన్ సాహిత్యం చదవడం యొక్క ప్రాముఖ్యత" అనే అంశంపై రెండు రోజుల కార్యక్రమాన్ని, రాయచూర్, గుల్బర్గ, షోరాపూర్, గోగి, ఇంకా కొన్ని ఇతర సెంటర్లనుండి వచ్చిన సుమారు వంద మంది అభ్యాసీలకోసం నిర్వహించారు. ఈ రెండు రోజులు కార్యక్రమం ఉదయం ఏడున్నరకు సత్సంగ్‌తో ప్రారంభమైంది. చర్చలు, ప్రశ్నోత్తర కార్యక్రమాలు, ఇంటెరాక్టివ్ సెషన్స్, క్విజ్ వంటి ఇతర కార్యక్రమములతో ఈ కార్యక్రమం, సాయంత్రం సత్సంగ్‌తో ముగిసింది. సో॥. డా. గజేంద్ర సింగ్ (జోనల్-ఇన్-చార్జ్ – ఉత్తర కర్ణాటక) గారు కార్యక్రమంలో పూర్తిగా పాల్గొని, సమయోచితంగా తమ అనుభవాలను అందరితో పంచుకొన్నారు. అభ్యాసీలందరు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం వలన తాము లాభపడ్డామని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. జూన్ చివరి వారంలో, ఇటువంటి కార్యక్రమమే, గుల్బర్గ ఆశ్రమంలో నిర్వహించడానికి ప్రణాళిక చేయబడింది.

## ఖరగ్‌పూర్, పశ్చిమ బెంగాల్

మార్చ్ తొమ్మిదవ తేదీనాడు ఖరగ్‌పూర్ కేంద్రంలో, ముప్పైఐదు మంది క్రొత్త అభ్యాసీలకోసం ఒక కార్యక్రమం నిర్వహించబడింది. ప్రాపంచిక విషయా కంటే, లక్ష్య సిద్ధికి ఇవ్వవలసిన ప్రాధాన్యత యొక్క ఆవశ్యకతను గూర్చి మాస్టర్‌గారు నొక్కివక్కాణించి చెప్పిన సందేశాత్మక వీడియో ప్రదర్శింపబడింది. సాధనాపరమైన అనేక సందేహాలు నివృత్తి చేయబడ్డాయి. కొంతమంది అభ్యాసీలు తాము ఎలా సాధన చేస్తున్నారో వివరించి చెప్పినప్పుడు, వారు సాధనను సూచించిన విధంగా చేయడంలేదని గమనింపబడింది. వారికి సూచించిన పద్ధతిలో సాధన చేయమని చెప్పడం జరిగింది. "ప్రాక్టీస్ ఆఫ్ సహజ్ మార్గ్" నుండి, ప్రార్థన, ధ్యానము, మరియు నిర్మలీకరణ అనే అంశాలను బెంగాలీ మరియు ఇంగ్లీష్‌లో చదివి, హిందీ భాషలోనికి తర్జుమా చేయడం జరిగినది. ప్రార్థన, ధ్యానము, నిర్మలీకరణ, సత్సంగ్ ఇంకా భండారా అన్న అంశాలపై హిందీ భాషలో, సోదరి॥. చంద్ర కాంత గారు, దృశ్య వివరణ (ప్రెజెంటేషన్) ఇచ్చారు. టీ, అల్పాహారాలతో ఈ కార్యక్రమము ముగిసింది.


## క్రొత్త ప్రచురణలు



అనంతం వైపు
తమిళ్



సహజ మార్గము అంటే ఏమిటి? - మరాఠీ




వారంటున్నారు
5వ భాగం

## క్రొత్త నియామకాలు

సెంటర్-ఇన్-ఛార్జ్ , గోవా


**సోదరులు దత్తప్రసాద్ వినాయక్ భోంస్లే**


నా గురువర్యులు
ఆడియో బుక్ - తెలుగు


సత్యోదయము
ఆడియో బుక్ - బెంగాలీ



అనంతం వైపు
హిందీ, ఆడియో బుక్






సత్యోదయం
ఆడియో బుక్ – మళయాళం

సహజమార్గ భావవాహిని
తమిళ్, తెలుగు, హిందీ, మరాఠీ, గుజరాతీ, కన్నడ, మళయాళం



ది పాయింట్ ఆఫ్ అటెన్షన్
ఇంగ్లీష్ – DVD



ఇండియా ఇన్ ది వెస్ట్
ఇంగ్లీష్ – DVD


ఇన్ ట్యూన్ విత్ నేచర్
ఇంగ్లీష్ – DVD

# కేరళ జోనల్ ఆశ్రమం – అళువ

## కాంతికేంద్రం

“ ‘ఈ సృష్టిలోనిది ఏదీ నాది కాదు’ అన్నది ప్రకృతిలోని మొదటి, ఇంకా చివరి ధర్మ సూత్రాలు చెప్తాయి; కానీ, దివ్య కృప నా ద్వారా ప్రవహించే విధంగా నేను తయారైనప్పుడు, నేను అనంతుడినైపోతాను – ఎందుకంటే, ఈ అనంతమైన దివ్య ప్రవాహం నిరంతరంగా ప్రవహించడానికి అనంతమైన వాహిక అవసరం అవుతుంది కాబట్టి. “

పీ. రాజగోపాలాచారి, 6 సెప్టెంబర్ 1995, అళువ



మొదట్లో అళువలోని సో.॥ ఎం.పి. మధుసూదనన్ గారి ఇంట్లో సత్సంగ్ జరిగేది. అభ్యాసీల సంఖ్య పెరుగుతున్నందువల్ల, ఆయన తన ఇంట్లోని మొదటి అంతస్తులో మెడిటేషన్ హాలును నిర్మించారు. దాన్ని, అప్పటి మిషన్ సెక్రటరి సో.॥ సర్నాద్ గారు, మే 20, 1994 నాడు ప్రారంభించారు. మాస్టర్‌గారు కేరళను 1995 వ సంవత్సరంలో సెప్టెంబర్ ఆరవతేదీన మొదటిసారి అధికారికంగా సందర్శించారు. ఆ సందర్భంగా, అక్కడి మహాత్మాగాంధి మున్సిపల్ టౌన్ హాల్ లో ఉత్సవం నిర్వహించగా, అందులో ఎనిమిది వందల మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

అక్కడకి దగ్గర్లో ఉన్న ‘కడుంగలూర్’ అనే గ్రామంలో ఆశ్రమం కోసం స్థలం సేకరించడానికి మాస్టర్‌గారు జనవరి 12, 1996న అనుమతిని ఇచ్చారు. ఒక దిగువప్రాంతం లో రెండు ఎకరాల కంటే కాస్త ఎక్కువగా ఉన్న స్థలాన్ని కొనుగోలుచేయబడింది. అ ప్రదేశాన్ని ఎర్రమట్టితో నింపి, సరిహద్దు గోడలు కట్టి, ఒక గేటును పెట్టారు. దానికి ‘సహజ గ్రామం’ అని పేరుపెట్టారు. అందులో, డెబ్భై సెంట్ల స్థలాన్ని ఆశ్రమానికి కేటాయించి, మిగిలిన స్థలాన్ని, అయిదు సెంట్ల చప్పున నివాసానికి ప్లాట్లుగా విభజించారు. ముందుగా స్థల సేకరణకైన ఖర్చును, ఇరవైఎనిమిది మంది అభ్యాసీలు పంచుకొన్నారు; ప్రస్తుతం ఆ ప్రాంగణంలో పది కుటుంబాలు నివసిస్తున్నాయి.

ఫిబ్రవరి 25, 2001 నాడు, మాస్టర్‌గారు ఆ కేంద్రాన్ని సందర్శించి, ఆశ్రమ ప్రారంభోత్సవం చేసారు. అప్పటికి అక్కడ, అయిదువేల చదరపు అడుగుల మెడిటేషన్ హాలు, మొదటి అంతస్థులో మూడువైపులా మూడు డార్మిటరీలు, రెండవ అంతస్తులో రెండు పెద్ద ఓవర్ హెడ్ నీటిటాంకులు ఉన్నాయి. ఆ తర్వాత మాస్టర్ గారు అక్కడ ప్లాట్‌లు



ఉన్న అభ్యాసీల నుండి కొంత స్థలాన్ని, మిషన్ కోసం కొనుగోలు చేయుమని సూచించారు. ప్రస్తుతం మిషన్‌కు 1.14 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది.

2011 లో ఆశ్రమపు ముందు భాగానికి విస్తృతమైన మార్పులు చేసారు. కేరళలో సాధారణంగా పెద్ద ఎత్తున ఉండే వర్షాలను, అధిక తేమను తట్టుకునేలా, కేరళ నిర్మాణ శైలిలో ముందరి భాగాన్ని, స్టీలుతో, రంగు వేసిన అల్యూమినియం, మిశ్రలోహంతో తయారు చేసిన షీట్లతో పైకప్పును పునర్నిర్మించారు. 2012 లో పునరుద్ధరీకరణ పూర్తైన తర్వాత వీడియో చిత్రాలను తీసి, మణపక్కంలో, మాస్టర్ గారికి చూపించగా, ఆయన దాన్ని చూసి ‘అద్భుతం’ అని అన్నారు.

ప్రస్తుతం ఆశ్రమంలో, డీ–సెంట్రలైజ్డ్ విధానంలో (మాస్టర్ల జన్మదిన ఉత్సవాలను ఎవరి సెంటర్లో వారు జరుపుకొనే విధం) భండారాలు, జోనల్ లెవల్ సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ప్రిఫెక్ట్‌ల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంకా ఈ ఆశ్రమం ఎస్.హెచ్.పి.టి., ఎస్.ఆర్.సి.ఎం ప్రచురణలకు జోనల్ పంపిణీ కేంద్రంగానూ, జోనల్ ఎకౌంట్స్ నోడల్ కేంద్రంగాను పనిచేస్తోంది. కేరళలో జరిగే అన్ని మిషన్ కార్యక్రమాలూ ఇక్కడినుండే నడపబడుతున్నాయి. కేరళలో అన్ని మిషన్ కార్యక్రమాలకూ ‘అళువ’ కేంద్రంగా నిలుస్తోంది.





To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2014 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. “Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.